# గ్యారెంటీలను నమ్మితే అధోగతే

- కాంగ్రెస్‌కు 50 ఏండ్లు అధికారమిస్తే చేసిందేమీలేదు
- పొరపాటున చెయ్యికు ఓటేస్తే కటిక చీకట్లే ● అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారం మండలంలో ప్రజాఆశీర్వాద యాత్రలు
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు


ధర్మారం: మల్లాపూర్ గ్రామంలో బతుకమ్మలతో మంత్రి ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

ధర్మారం,నవంబర్ 11: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మితే అధోగతి పాలుకాకతప్పదని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను హెచ్చరించారు. 50 ఏండ్లు అధికారమిస్తే ఏమీ చేయని కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మళ్లీ ఒక్కచాన్స్ అంటూ ప్రజల ముందుకురావడం విడ్డూరమన్నారు. శనివారం శనివారం ధర్మారం మండలం మల్లాపూర్, నాయకంపల్లి, పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాల్లో ప్రజాఆశీర్వాదయాత్రలు నిర్వహించారు. ఆయాగ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఒగ్గుడోలు నృత్యాలు, మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిని మరిచి అవినీతికి పెద్దపీట వేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వెనుకబాటుకు ఆ పార్టీయే కారణమని ఆరోపించారు. నాడు దళితులకు తక్కువ సబ్సిడీతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారన్నారు. కానీ సీఎం కేసీఆర్ దళితకుటుంబాలకు దళితబంధు కింద రూ. 10 లక్షలు అందిస్తున్నారని గుర్తు చేశారు. వారి పాలనలో కేవలం రూ.200 పింఛన్ మాత్రమే ఉండేదన్నారు. సీఎం కేసీఆర్ రూ. 2000 వేలకు పెంచారన్నారు. ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి గోస తీర్చారని, రైతాంగానికి నీటి తీరువా రద్దుతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా, పంట పెట్టుబడికి రైతుబంధు ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయం, మరణించిన రైతు కుటుంబానికి రైతు బీమా ద్వారా రూ.5 లక్షల సహాయాన్ని అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నా. నిరుపేద యువతుల వివాహాలకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష 16 వేల సహాయం అందిస్తున్నారని చెప్పారు. మూడోసారి అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు 5,016కు, రైతుబంధు సహాయాన్ని 16 వేలకు పెంపు, ఆరోగ్య రక్ష పథకం ద్వారా 15 లక్షల బీమా సౌకర్యం, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ. 3వేల గౌరవ భృతి అందించడం, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ ఉచితంగా సన్నబియ్యం, రూ. 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. ఇలాంటి తరుణంలో ప్రజలు పొరపాటున హస్తం గుర్తుకు ఓటేసి ఆగంకావద్దని హితబోధ చేశారు. ఈ క్రమంలో ధర్మపురిలో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధు ద్వారా సహాయం అందుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఎస్సీలు ఆగం కాకుండా దళితుల ఉన్నతి కోసం సహాయం అందించే ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఇక్కడ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు బలరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచులు గంధం వరలక్ష్మి, భూక్యా లావణ్య, బద్దం సుజాత, సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచులు మంద శ్రీనివాస్, నునావత్ శ్యామల రవి నాయక్, బండారి శ్రీనివాస్, కనుకుట్ల సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య,మండల కో ఆప్షన్ సభ్యుడు రఫి, విండో డైరెక్టర్లు నిమ్మ మల్లయ్య, సులోచన, బద్దం లింగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గుండా సత్యనారాయణరెడ్డి, నేతలు బంగుటపు కొమురయ్య, బద్దం వెంకట్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, భూక్య కొమురయ్య, నాయక్, మెన్నేని వెంకటేశ్వర్ రావు, బొజ్జ మహిపాల్, మెన్నేని నర్సింగారావు, గంధం రవీందర్, గంధం మల్లయ్య, బద్దం సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మూల సంజీవరెడ్డి,ఆవుల శ్రీనివాస్, గుర్రం తిరుపతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అరాచకం వైపా..? బీఆర్ఎస్ అభివృద్ధి వైపా..?

- ప్రజలారా మీరు ఎటువైపో తేల్చుకోవాలి ● పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ● బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతల చేరిక


పెద్దపల్లి: కనగర్తి గ్రామ యాదవ సంఘం నేతకు గులాబీ కండువా కప్పుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్11: 'ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని విస్మరించింది. సాగు, తాగునీరు, కరెంట్ ఇవ్వకుండా ప్రజలను గోసపెట్టింది. పాలనను గాలికొదిలి అరాచకాలు సృష్టించింది. కానీ తెలంగాణ సిద్ధించిన తర్వాత కేసీఆర్ సర్కారు అభివృద్ధి, సంక్షేమా న్ని పరుగులు పెట్టించింది. ప్రజలు ఆలోచించాలి. అరాచకాల కాంగ్రెస్ వైపు ఉంటారో.. లే దా అభివృద్ధి చేసే బీఆర్ఎస్ వైపు ఉంటారో.. తేల్చుకోవాలి' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కల్లబొల్లి మాటలు నమ్మి చేతి గుర్తుకు ఓటేస్తే కష్టాలు తెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఉద్యమాల పురిటిగడ్డ పెద్దపల్లిపై గులాబీ జెండాను రెపరెపలాడించాలని విజ్ఞప్తిచేశారు. శనివారం ఓదెల మండలం కనగర్తిలోని యాదవ కులస్తులు, పలు పార్టీల నాయకులు చీకురాయికి కాంగ్రెస్ వార్డు మెంబర్ బండారి స్రవంతీకిష్టస్వామి, సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లికి చెందిన కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో దాసరి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరగా వారికి పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్యే దాసరి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనను చూసే అన్నివర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లిలో తన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, బీఆర్ఎస్ సెక్రట రీ ఎండీ ఖలీల్, వార్డు సభ్యులు శారద, తోట సదయ్య, పోలం మల్లయ్య,ఎల్లయ్య, బండ మల్లయ్య, ఇట్టవేణి కొంరయ్య, ఎల్లయ్య, వేల్పుల కుమార్, శంకరి స్వామి, సుల్తానాబాద్‌లో బల్దియా చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేశ్, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, పట్టణాధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు కంకణాల ఆశాలు, తిప్పారపు దయాకర్, బైరగోని ప్రభాకర్, ఆరెపల్లి సరేశ్, పురం రమణ, వీరబోయిన సుధీర్, గాజుల అరుణ్ పాల్గొన్నారు.

**చేరింది వీరే..**

యాదవ సంఘం కనగర్తి గ్రామాధ్యక్షుడు మల్లెత్తుల ఓదెలు,ఉపాధ్యక్షుడు కాల్వ కొమురయ్య, మాజీ అధ్యక్షుడు మంద సమ్మయ్య, మారం రాములు, పోలం మల్లయ్య, మంద లక్ష్మయ్య, ఆవుల పోశాలు, వేల్పుల లీలా, వేల్పుల నాగవనిత, మల్లెత్తుల శారద, మారం అమృతమ్మ, మారం మల్లమ్మ, ఆవుల మల్లమ్మ, ఆవుల స్వరూప, కాల్వ విజయ, కాల్వ పోచమ్మ, కాల్వ సంధ్య, వేల్పుల గట్టయ్య, శంకరమ్మ, లక్ష్మి, ఆవుల లక్ష్మి, సుగ్లాంపల్లికి చెందిన మామిండ్ల సారయ్య, పసేడ్ల నారాయణ, సుంకర సారయ్య, కొత్తూరి రామస్వామి కలవేణి సంపత్, దొడ్డే శంకర్, కలవేణి నర్సయ్య, చొప్పరి రమేష్, కలవేణి సది, పసేడ్ల మొగిలి, మామిండ్ల లచ్చయ్య, సందెనవేణి ఎల్లయ్య, రంగయ్య, బల్ల రాజయ్య, ఉప్పరి సమ్మయ్య, చిట్టవేణి రమేశ్, అడిచర్ల లచ్చయ్య ఉన్నారు.

# గులాబీ జెండా ఎగురడం ఖాయం

- బీఆర్ఎస్ అంటే స్కీంలు.. కాంగ్రెస్ అంటే స్కాంలు
- అవినీతి చేసిన హస్తం పార్టీకి పాలించే హక్కు లేదు
- ఉద్యమ ద్రోహులు, టూరిస్టుల మాయమాటలు నమ్మరు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 11: 'బీఆర్ఎస్ అంటే స్కీంలు. కాంగ్రెస్ అంటే స్కాంలు.. ప్రజలు పథకాలు తెచ్చిన బీఆర్ఎస్‌వైపు ఉంటారా..? లేదంటే అవినీతి చేసే హస్తం పార్టీకి మద్దతిస్తారో.. తేల్చుకోవాలని ప్రజలకు రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ సూచించారు. ఓటుకు నోటుకు దొంగ రేవంత్‌రెడ్డి మరో దొంగకు మద్దతు తెలపడానికి రామగుండంలో సభ నిర్వహించడం విడ్డూరమని మండిపడ్డారు. జనంలేక వెలవెలబోయిన కాంగ్రెస్ సభ సాక్షిగా రామగుండం గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గోదావరిఖని చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభతో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాదని అర్థమవుతున్నదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రసంగానికి వచ్చిన కొందిమంది కూడా స్పందించలేదన్నారు. బోఫోర్స్ నుంచి బొగ్గు బ్లాకుల దాకా అవినీతి చేసిన కాంగ్రెస్‌కు రాష్ట్రాన్ని పాలించే హక్కులేదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బొగ్గు కుంభకోణంలో నాటి మంత్రి దాసరి నారాయణ రావు జైలుకెళ్లిన విషయం గుర్తు తెచ్చుకోవాలన్నారు. 1975లో ఓసీపీలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీయేనని ఈ ప్రాంత కార్మికులు మరో ప్రాంతానికి వెళ్లకుండా ఉండేందుకే జీడీకే-5 గనిని ఓసీపీగా మార్చాల్సి వచ్చిందని, ఓసీపీ-5 నూతన గని కాదన్నారు. ఆ మాత్రం అవగాహన లేని రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఒకనాడు సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ నేడు సోనియాను తెలంగాణ దేవత అంటున్నాడని, అది నాలుకా తాటిమట్టా అని మండిపడ్డారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మను ప్రపంచ వ్యాప్తం చేయడమే గాక ఉద్యమ స్ఫూర్తిలో భాగం చేసిన కవితక్కను విమర్శించడాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. రామగుండంలో ప్రజలు చైతన్యానికి మారుపేరని ఉద్యమ నేపథ్యం కలిగిన వారని ఉద్యమ నేలపై ఉద్యమ ద్రోహులు, టూరిస్టులు దొంగ మాటలు నమ్మబోరన్నరు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. సమావేశంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్, నాయకులు మూల విజయారెడ్డి, మురళీధర్ రావు, తోడేటి శంకర్, మాదాసు రాంమ్మూర్తి, జెవి రాజు, చిప్ప రాజేశ్, జిమ్మి బాబు, కళావతి, పిల్లి రమేశ్, గోవర్ధన శాస్త్రి, శాంత లక్ష్మి, స్వాతి పాల్గొన్నారు.


**పాతాళం వరకు కాంగ్రెస్ అవినీతి**

కాంగ్రెస్ అంటేనే కుంభకోణాలు. ఆ పార్టీ ఆకాశం నుంచి పాతాళం వరకు, టూజీ స్పెక్ట్రం నుంచి బొగ్గు బావుల దాకా అవినీతి పాల్పడింది. కాంగ్రెస్, ఎర్రజెండా యూనియన్లు సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు పోగొట్టి కార్మికుల వారసుల జీవితాలను నాశనం చేసినయ్. సీఎం కేసీఆర్ వచ్చాకే వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించారు. ఇప్పుడు ఓసీపీలను మూసేసి అండర్ గ్రౌండ్ మైన్స్ కావాలని కాంగ్రెసోళ్లు మాట్లడుతుండడం విడ్డూరంగా ఉన్నది. అసలు రాష్ట్రంలో, దేశంలో 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న ఆ పార్టీ ఏనాడూ ఓసీపీలకు వ్యతిరేకమని చెప్పలేదు. బొగ్గుబాయిల గురించి మాట్లాడలేదు. కానీ, ఎన్నికల వేళ 'ఓసీపీలు వద్దు.. అండర్ గ్రౌండ్ ముద్దు' అని రేవంత్ రెడ్డి మాట్లడుతున్నడు. ఇది కేవలం రాజకీయలబ్ధి, అధికారంలోకి రావాలనే ఉద్దేశమే. శనివారం జరిగిన రేవంత్ రెడ్డి సభను ఈ ప్రాంత ప్రజలంతా తిరస్కరించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ విజయం ఖాయం.

**- కెంగర్ల మల్లయ్య, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

# మంథని గడ్డ..గులాబీ అడ్డా

- కాంగ్రెస్ వస్తే అంధకారం ● మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్


మంథనిలోని రాజగృహలో పార్టీలో చేరిన అక్కెపల్లి గ్రామ నాయకులతో పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 11: మంథని గడ్డా.. గులాబీ పార్టీకి అడ్డ..ఇక్కడ గులాబీ జెండా ఎగురడం ఖాయం..రాష్ట్రంలో మళ్లీ మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ధీమా వ్యక్తం చేశారు. అన్ని సర్వేలు ఇదే విషయం తేల్చిచెబుతున్నాయని పేర్కొన్నారు. మంథని రాజగృహలో కాటారం సబ్ డివిజన్ కిసాన్ రైతు సేవా సంఘానికి చెందిన 100 మంది, కాటారం మండలం గారేపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కొండ వెంకటస్వామి, కొండ రాజేందర్, కొండ మహేశ్, గోగు స్వామి, మంథని మండలం అక్కెపల్లికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన మాజీ సర్పంచ్ మబ్బు ఓదెలు, నాయకులు పెయ్యాల తిరుపతి, అభిరాం, బుద్దార్థి వెంకటయ్య, పెయ్యాల రాజు, మబ్బు నరేష్, సిద్ద రాకేశ్, పుట్టపాక గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కన్నూరి పుష్పలత-తిరుపతి, మహదేవపూర్ మండలం ఎన్కపల్లికి చెందిన 20 మంది కాంగ్రెస్ట్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని సైతం తాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఈ నేపథ్యంలోనే అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కార్యకర్తలు కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.